# విజయవాడ వార్త

## దేవుడంటే భయం లేని కూటమి నేతలు

**పెనమలూరు/పామర్రు మార్చి 20 ప్రభాతవార్త :** దేవుళ్ళు అంటే భయం లేదని దేవాలయాలను సైతం కూ ల్చడానికి కూటమి నేతలు వెనుకాడడం లేదని కూటమినేతలు



దేవుళ్లను సైతం రాజకీయాల్లోకి లాగుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మండిపడ్డారు. పామర్రు మండలం ఐనంపూడి గ్రామంలో గంగానమ్మ గుడి గోడ కూల్చివేత పై నిరసనలు వెల్లువెత్తాయి చంద్రబాబు నాయుడు వెంకటేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగాడని ఇక్కడ కుమార్ రాజా గంగానమ్మ గుడులను వదలడం లేదని ఎద్దేవా చేశారు. ఐనంపూడి గ్రామంలో భూమి ఆక్రమణ జరిగిందని ఫిర్యాదు చేస్తే పట్టించుకోని రెవెన్యూ అధికారులు గంగానమ్మ గుడి గోడను కూల్చడానికి అధికారులు అధిక సంఖ్యలో పోలీసులు రావడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. దళితులకు సంబంధించిన గంగానమ్మ గుడి పై ఎమ్మెల్యేకు ఎందుకు అంత వివక్షత అని ఆయన ప్రశ్నించారు. అదే గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైతే ఎందుకు అధికారులు స్పందించడం లేదని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సమాధానం చెప్పనిదే కదిలేది లేదని బైఠాయించారు. అక్రమనకు గురైన భూమిని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ ఆర్డీవోకు ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి

**పెనమలూరు మార్చి 20 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్



యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ ఆరో తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహించబోయే భారీ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బోర్డులో నిధులు భవన నిర్మాణ కార్మికులకు చెందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెనమలూరు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆదినారాయణ సి ఐ టి యు కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం ఎస్.కె బాబు శంకర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని : బయాలజిస్ట్ కామేశ్వరరావు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 20,ప్రభాతవార్త :** దోమల నివారణకు తాగి వదిలేసిన కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ఖాళీ డబ్బాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని బయాలజిస్ట్ కామేశ్వరరావు పేర్కొన్నారు.దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కోసం నగర ప్రజలందరూ ప్రతి ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం భవానీపురం ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు దోమల బారిన పడకుండా ఉండేందుకు వివిఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు వారి ఇళ్ళలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే నిర్వహించాలని వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఫ్లవర్ వాజులు,కూలర్లు,పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు




దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆక్స్ ఫర్డ్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రభావతి,ఇనస్పెక్టర్లు, మలేరియా ఇనస్పెక్టర్లు,హెల్త్ అసిస్టెంట్లు, మలేరియా సిబ్బంది,ఎఎన్‌యంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వ్యక్తి పై గొడ్డలితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

**ఎ కొండూరు, మార్చి 20, ప్రభాతవార్త :** తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే ఉక్రోషంతో ఎన్‌టిఆర్ జిల్లా పెద్ద తండా గ్రామానికి చెందిన లావూరి సీతారామ్ అనే వ్యక్తి చీమలపాడు గ్రామానికి చెందిన పటాపంచల జమలయ్య (బాబు) అనే వ్యక్తిపై గొడ్డలితో దాడి చేసిన కేసులో నిందితుడైన సీతారామ్ అనే గిరిజన లంబాడా యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై గంధం మహాలక్ష్మడు తెలిపారు. తీవ్ర గాయాలపాలైన జమలయ్య (బాబు) విజయవాడ ప్రయివేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం కోసం బంధువులు మెరుగైన వైద్య సేవలందిస్తున్నారు. పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ జరుగుతుందని ముద్దాయిపై




చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షిస్తామని ఎస్సై మహాలక్ష్మడు తెలిపారు. వ్యక్తిగత వివాదాలను చట్టబద్ద మార్గంలో పరిష్కరించుకోవాలని కక్షలు, కార్పణ్యాలు పెంచుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆ సంస్కృతి రాబోయే తరాల వారికి బీజం నాటుతుందని, ప్రతి ఒక్కరు శాంతియుత జీవనం కొనసాగించాలని ఎస్సై గంధం మహాలక్ష్మడు ఈ సందర్భంగా మండల ప్రజలకు సూచించారు.

## ఘనంగా కంచికచర్ల గ్రామ మాజీ సర్పంచ్‌లు కాలవ సీతారామయ్య,వేమా నరసింహారావుల వర్ధంతి

**కంచికచర్ల మార్చి 20 ప్రభాతవార్త:** కంచికచర్ల గ్రామ మాజీ సర్పంచ్‌లు కాలువ సీతారామయ్య, వేమా నరసింహారావు ల వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక నెహ్రూ సెంటరలక్ష గల కాలవ




సీతారామయ్య వేమా నరసింహారావుల విగ్రహాలకు కాలవ సీతారామయ్య కుమారులు కాలవ నాగేశ్వరరావు, వాసుదేవరావు, జనార్ధన రావు, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి శివరాధకుమారి లు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ వైఎస్ రాజశేఖరరెడ్డి, వంగవీటి రంగా విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దబాబు, కంచికచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగిరెడ్డి రంగారావు, జనసేన నాయకులు దేవిరెడ్డి శ్రీనివాసరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు 324, సూదుల మురహరి, ఆకుల రామారావు శింగరపు శ్రీనివాసరావు, మంగినేని ఏడుకొండలు, ప్రసాద్, కొఠారి రవిబాబు, మురిమురిపాండు, దాసరి రాంబాబు, శింగంశెట్టి సురేష్, వెలగలేటి బాబు, గ్రంధి వెంకటేశ్వరరావు, వేమా శివకోటి, పుల్లగూర దుర్గారావు, బాషా, కాలవ సీతారామాంజనేయులు, ఉప్పు స్వామి, దాసరి రాజా, కొత్త శ్రీను కోటేశ్వరరావు, నారిశెట్టి శ్రీనివాసరావు, గువ్వల శ్రీను, తాళ్లపల్లి సత్యం, కావాటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ, ఏఐతో వసంతకాలపు స్టైల్ను నిరాఘాటంగా కనుగొనవచ్చు

**విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త :** ఒక ఫోటో లేదా ఒక సరళమైన ప్రశ్నతో, ప్రేరణను ఔట్ఫిట్ వాస్తవరూపంలోకి మార్చుకోడానికి ఏఐసశక్తమైన టూల్స్‌తో బ్యూటీ, స్టైల్ మొత్తం వేసవి అంతా అద్భుతమైన లుక్స్ను అందించడానికి సిద్దంగా వున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. ద స్ప్రింగ్ సమ్మర్ 26 కలెక్షన్‌లో, దుస్తులు, పాదరక్షలు, గడియారాలు, లగేజ్, మరియు సౌందర్యసాధనాలు 200లకు పైగా ప్రముఖ బ్రాండ్లు 1 లక్షకు పైగా స్టైల్స్, అధునాతన ఫ్యాషన్ స్నీకర్లు స్టేట్మెంట్ యాక్సెసరీలు కస్టమర్లకు లభిస్తాయన్నారు.

## రోహిత్ శర్మ, ప్యాడీడీ అప్టాన్ భాగస్వామ్యంలో ఆర్ఎస్ కోడ్‌ను వెల్లడించిన రాయల్ స్టాగ్

**విజయవాడ, మార్చి 20, ప్రభాతవార్త :** క్రికెట్ జ్వరం తారాస్థాయిలో ఉన్న ఈసమయంలో, సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ త్రాగునీరు రాయల్ స్టాగ్ కోడ్ ఆఫ్ లార్జ్ (ఆర్ఎస్ కోడ్)ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ ప్రతినిథులు తెలిపారు. రెండు ఐసీసీ టీ20 ప్రపంచ కప్పులను గెలిచిన ఏకైక భారతీయుడు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వుంటారన్నారు.

## నేడు ఈద్ ఉల్ పితర్ ప్రత్యేక ప్రార్ధనల ఏర్పాట్లు పూర్తి

**ఎ కొండూరు, మార్చి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విసన్నపేట మండలాల్లో ముస్లీం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ నమాజ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. తిరువూరు, ఎ కొండూరు చీమలపాడు కంభంపాడు విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ఈద్గాల వద్ద కొన్ని గ్రామాల్లో ఆయా మస్జీద్‌ల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించటానికి ముతవల్లీలు మస్జీద్ కమిటీల ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. ఈద్గాల వద్ద టెంట్‌ల ఏర్పాటు, తాగునీరు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ తిరువూరు నియోజకవర్గంలోని ముస్లీం సోదరులు శనివారం ఉదయం 9 గంటలకు ఆయా మస్జీద్‌ల నుండి ఈద్గాల వద్దకు తక్బీర్ నిర్వహిస్తూ ఉదయం 9.30 గంటలకు ఈద్ ప్రార్ధన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్ నమాజ్ కంటే ముందే ధనిక ముస్లీంలు పేద ముస్లీంలకు ఫిత్రాదానం చేసి ప్రార్ధనలు నిర్వహిస్తారు. అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లాహిలాహిఇల్లల్లాము అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లా హిల్ హంద్ తక్బీర్ పఠిస్తూ ఈద్గాల వద్దకు వెళ్లి మత గురువుల ఆధ్వర్యంలో ప్రార్ధనలు దువా చేస్తారు.

## గ్యాస్ కోసం ప్రజలు ఆందోళన చెందవద్దు

### -మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, మార్చి 20 (ప్రభాతవార్త) :** వంట గ్యాస్ కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరాలకు తగినట్లుగా గృహ అవసరాలకు తగినట్లుగా గ్యాస్ లభ్యత ఉందని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిణామాల కారణంగా గ్యాస్ లభ్యతపై ప్రజల్లో అనుమానాల కారణంగా ఒక్కసారిగా డిమాండు పెరిగి గ్యాస్ సరఫరాలో కొంత ఇబ్బంది ఏర్పడిందని దానిని అధిగమించామని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 14వ తేదీన 5.04 లక్షల బుకింగ్స్ ఉండగా, ప్రస్తుతం అవి 2.96 లక్షలకు తగ్గాయన్నారు. సోషల్ మీడియా ప్రచారాలు, ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయని అటువంటి వాటిని ప్రజలు పట్టించుకోవద్దని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నాటికీ 2,96,803 బుకింగ్ లు ఉంటే, 2,78,449 డెలివరీ లు ఇచ్చాం, ఎక్కడ కూడా సరఫరా చైన్ లో లోపం రాకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ నెల 21వ తేదీన విశాఖ రావాల్సిన ఎల్.పి.జి. గ్యాస్ నౌక కొన్ని అనివార్య కారణాల వల్ల 26న చేరుకోబోతోందని ఇది వస్తే చాలా వరకు సమస్య తిరుతుందని వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారని, గ్యాస్, ఆయిల్, పవర్ విషయాల్లో ప్రత్యామ్నాయ ఇంధనాల్ని ఉపయోగించుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. రాష్ట్రంలోని అర్బన్ ప్రాంతాల్లో పైపులైన్ ద్వారా సుమారు 2.50 లక్షల నూతన గృహాలకు పి.ఎన్.జి. గ్యాస్ పైప్ లైన్ వేసేలా ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. వాణిజ్య అవసరాలకు ముందుగా వసతి గృహాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రుల్లో ఎలాంటి కొరత లేకుండా ఒక ప్రోటోకాల్ ప్రకారం వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అన్నా క్యాంటీన్లు, బస్సు క్యాంటీన్లలో కూడా ఇబ్బంది రాకుండా చూసుకుంటున్నామని వివరించారు.గ్యాస్ ఏజెన్సీలపై రాష్ట్ర వ్యాప్తంగా నిఘా ఉందని, గృహ అవసరాల గ్యాస్ ను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. ఈరోజు కూడా రాష్ట్రవ్యాప్తంగా అలాంటి 9 ఏజెన్సీలను గుర్తించి వెంటనే సస్పెండ్ చేస్తున్నామని, ఇక మీదట కూడా ఈ కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. గృహ అవసరాలకు కచ్చితంగా ఓటిపి ద్వారానే సరఫరా జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పట్టించే వారిని ఉపేక్షి ంచం. రాష్ట్రంలో ఉన్న 55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో 12 వేల కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు అందించాం. గ్యాస్ తో సంబంధం లేకుండా పిల్లలకు పోషకాహార లోపం లేకుండా చూస్తాం. మిగిలిన కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు అందించే ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు.

**కిరోసిన్ పంపిణీకి చర్యలు**

గ్యాస్ కొరతపై కేంద్ర ప్రభుత్వం సారించిందని, ప్రత్యామ్నాయ ఇంధనంగా వచ్చేవారం రాష్ట్రానికి 2,800 కిలో లీటర్ల కిరోసిన్ రానుందని, దానిని పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. కిరోసిన్ పంపిణీకి పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ప్రతి కుటుంబానికి ఎన్ని లీటర్లు కిరోసిన్ ఇవ్వాలనేది త్వరలో నిర్ణయిస్తామని చెప్పారు.

## పారదర్శకంగా పంట నష్టాల నివేదికలు

**విజయవాడ తూర్పు, మార్చి 20 (ప్రభాతవార్త) :** అకాల వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని, వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉన్నారని, వివిధ పంటలకు సంబంధించి పారదర్శకంగా పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతోందని, తుది నివేదికల ఆధారంగా పరిహారం అందుతుందని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. అకాల వర్షాలు వ్యవసాయ, ఉద్యాన పంటలకు కలిగించిన నష్టంపై శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. అకాల వర్షాలు, గాలులు, వడగళ్ల వల్ల వివిధ పంటలకు జరిగిన నష్టాల వివరాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు, గాలుల వల్ల వరి, మొక్కజొన్నతో పాటు స్వల్పంగా జొన్న, మినుము పంటలకు నష్టం వాటిల్లిందని, అదేవిధంగా అరటి, బొప్పాయి పంటలు కూడా కొన్నిచోట్ల దెబ్బతిన్నాయన్నారు. తుది నివేదికల ఆధారంగా నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ పంటలకు సంబంధించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు చేసే సూచనలను అన్నదాతలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే నా ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 20,ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన సేవలందించడం తన ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్‌గా ఆయన శుక్రవారం ఉదయం వివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్‌లో దుర్గగుడి ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అధికారిగా భాధ్యత లను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్ర బాబునాయుడు తనను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలి పారు. విజయవాడ నగరాన్ని సిఎం ఎప్పుడూ 'గేట్ టు అమరావతి'గా పేర్కొంటారని, అందుకనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలందించడం,ప్రజా సౌకర్యాలను విస్తరించడం తన ప్రధాన లక్ష్యమన్నారు.భాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విభాగాధిపతులతో సమావేశం నిర్వహించి,నగరంలో కొనసాగు తున్న అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు,వివిధ కార్యక్రమాలపై



సమీక్షించారు. నగరాభివృద్ధికి సంబంధించి ప్రాధాన్యత ఉన్న అంశాలను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి,పారిశుధ్యం,తాగునీటి సరఫరా, రహదారులు,ఇతర కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణలో నగర స్థాయిని నిలుపుకోడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించాఉ. అనంతరం వివిఎంసి ప్రధాన కార్యాలయంలోని శాఖలను ఆయన సందర్శించారు.కార్యక్రమంలో దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఒ శీనా నాయక్,అడిషినల్ కమీషనర్‌లు డాక్టర్ డి.చంద్రశేఖర్,ఎ.రవీంద్రరావు,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ ఇంజనీర్(ఇంఛార్జ్)పి.సత్యకుమారి,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) జి.సృజన, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి,జోనల్ కమీషనర్ కె.ప్రభుదాస్,సూపరింటెండింగ్ ఇంజనీర్(వర్క్స్) చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.విజయ లక్ష్మి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.శ్రీనివాస్,ఎ.శ్రీనివాసరెడ్డి ,జి.సామ్రాజ్యం,అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ గోపాలనాయక్,డాక్టర్ అన్నపూర్ణ,అసిస్టెంట్ కమీషనర్లు ఎ.యుబి శర్మ,హెలెన్,డిఎస్ఎస్ శ్రీనివాస్,బయాలజిస్ట్ కామేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.హరీష్ మేనేజర్ ప్రభావతి,సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు చేతి కర్రలు పంపిణీ

**పెనమలూరు మార్చి 20 ప్రభాతవార్త :** గంగూరు గ్రామంలోని ముస్లిం సోదరులకు వికలాంగులైన వారికి చేయూతనివ్వడానికి చేతి కర్రలను గ్రామ టిడిపి నాయకులు అబ్దుల్ గౌస్ అందజేశారు. గంగూరు గ్రామంలో ఉన్న వికలాంగులైన ముస్లిం సోదరులకు గ్రామ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ గౌస్ చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ హేమ గార్ల పెళ్లిరోజు సందర్భంగా గ్రామానికి చెందిన మక్బుల్ శుక్రవారం చేతి కలలను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వికలాంగులను ఆదరించాలని పుట్టిన గ్రామానికి ప్రజాసేవ చేయడం కొద్దిమందికే సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## పైప్ నేచురల్ గ్యాస్ కనెక్షన్ కావాలంటే కమాండ్ కంట్రోల్ కేంద్రంకు కాల్ చేయండి

**విజయవాడ తూర్పు, మార్చి 20 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ జిల్లాలో ఎవరికైనా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కనెక్షన్ కావాలనుకుంటే కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం 91549 70454 నంబరుకు కాల్ చేయవచ్చని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గృహాలు, హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లు తదితరాలకు సురక్షి తమైన, నిరంతర గ్యాస్ సరఫరా అందించేలా పీఎన్‌జీ కనెక్షన్లకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. పీఎన్‌జీ ప్రయోజనాలతో పాటు పూర్తి వివరాలను ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న సిబ్బంది వివరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం జిల్లాలోని గ్యాస్ సరఫరా స్థితిగతులు, భవిష్యత్తు కార్యాచరణ తదితరాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి పౌర సరఫరాల అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో గ్యాస్ సరఫరాను కొనసాగించాలని, ముఖ్యమంత్రి సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రాకుండా చూడాలన్నారు. పీఎన్‌జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పేదలను ఆదుకోవడంలోనే నిజమైన రంజాన్

**పెనమలూరు మార్చి 20 ప్రభాతవార్త :** ప్రజలకు సహాయం చేయడం పేద ముస్లింలకు చేయూతనివ్వడం నిజమైన రంజాన్ అని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. శుక్రవారం గోసాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇస్తారు విందులో ఆయన పాల్గొన్నారు. మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యం పేదలకు సహాయం వంటి మానవతా విలువలతో అల్లాహ్ ను అనుసరించడం అభినందనీయమన్నారు. ఎందుకు రాంబాబు మాబు సుభాని ఆధ్వర్యంలో ఉపవాసాలు ఆచరించి ముగించిన ముస్లిం సోదరులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మరుపూడి ధనకోటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు కోయా ఆనందప్రసాద్ కార్పొరేషన్ డైరెక్టర్లు సొంటి శివరాం ప్రసాద్ గీతా గోపి సంఘీపు రంగారావు షేక్ రవూఫ్ కోనేరు వెంకటేశ్వరరావు కోటమి నేతలు పాల్గొన్నారు



## ఉగాది కానుకగా ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదల పై హర్షం : కేసన శంకరరావు

**మంగళగిరి, మార్చి 20, ప్రభాతవార్త :** రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఉగాది కానుకగా 10,060 పోస్టుల భర్తీకి ఉద్యోగాల పండుగను ప్రకటించిన విద్యాఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకటించిన మొత్తం ఉద్యోగాలను 4 విడతల్లో భర్తీ చేసేలా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పై వారు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. యువ గళం పాదయాత్రలో నిరుద్యోగ యువతకిచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది ఉగాదినాడు జాబ్ క్యాలెండర్ ను మంత్రి లోకేష్ విడుదల చేస్తామనడం సంతోషదాయ కమన్నారు. 15న,ఉన్నత విద్యా శాఖకు చెందిన 1500 విశ్వవిద్యాలయ అధ్యాపక పోస్టులకు, ఆగస్టు 15న, 91 గ్రూప్1పోస్టులు హోం శాఖలో 2,778, ఇతర శాఖల్లో 928 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుందన్నారు. అలాగే సెప్టెంబర్ 15న,750 గ్రూప్2 503 ఏఈఈ ఇతరత్రా 506 పోస్టులకు మరియు అక్టోబర్ 15న,పాఠశాల ఇంటర్మీడియట్ విద్యకు చెందిన 3,004 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని తెలియజేశారు. ఈ అన్ని పోస్టుల భర్తీకి నిర్దేశిత పరీక్షల తేదీలను సమయాన్ని సిలబస్ ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ముందుగా ఉద్యోగార్థు లందరూ నైపుణ్యం పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇకపై నిరుద్యోగులందరూ శ్రద్ధగా ప్రభుత్వం తెలియజేసిన సిలబస్ మేరకు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, తప్పక ప్రభుత్వ ఉద్యోగం పొందేలా విజయ బావుటా ఎగరేయాలని శంకరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్యాస్ సంక్షోభం పై ప్రభుత్వం అప్రమత్తం

### -రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్

**పెనమలూరు మార్చి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభంపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని సంపత్రిక అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని ప్రజలు భయపడవలసిన అవసరం లేదని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్రవారం కానూరులోని రాష్ట్ర పౌరసరఫరాల




శాఖ కార్యాలయంలో రాష్ట్రంలో గ్యాస్ సర్ఫరా లో వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. 21వ తేదీన రావలసిన గ్యాస్ సిలిండర్లా చలనౌక 25వ తేదీన గమ్యానికి చేరుతుందని ఇక గ్యాస్ కొరత ఉండదని ఆయన అభయమిచ్చారు. విజయవాడలో గ్యాస్ కొరత ప్రే రెస్టారెంట్లు హోటళ్ల యజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పలుచోట్ల కట్టెలపై ఆధారపడి వంటలు నిర్వహించారని ఇకమీదట ఆ ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. గ్యాస్ దిగుబడి అవ్వగానే ముందుగా పాఠశాలలు హాస్టళ్లు ఆస్పత్రులకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజలు అవసరానికి మించి బుకింగ్స్ చేయవద్దని ఆన్లైన్ ద్వారా మాత్రమే గ్యాస్ ను బుక్ చేసుకోవాలని సూచించారు. లాక్ దందాను నడిపేవారు ఎంతటి వారైనా బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. పరిస్థితుల దృష్ట్యా తాత్కాలికంగా కిరోసిన్ వినియోగాన్ని మళ్లీ ప్రారంభించాల్సి ఉంటుందని నగరాల్లో పైప్డ్ గ్యాస్ పాలసీపై పని జరుగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఐసిఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి20, ప్రభాతవార్త:** ఏఎన్‌యులోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 28,29 తేదీలలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి ఆచార్య బట్టు నాగరాజు తెలిపారు. ఐసిఎస్ఎస్ఆర్ సహకారంతో వస్తు సేవల పన్నులు- దక్షిణాది రాష్ట్రాల వైద్య సేవల వినియోగంపై ఆర్థిక సామాజిక ప్రభావం అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు.

# భరించలేని దుర్వాసన.. ముక్కు మూసుకొని ప్రయాణం...

**నాదెండ్ల, మార్చి 20, ప్రభాతవార్త:** పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం.. ప్రయాణికుల ఆరోగ్యం పాలిట హానికరంగా మారింది. నాదెండ్ల మండలం కనపర్రు శివారు మల్లాయపాలెం వద్ద నరసరావుపేట వెళ్లే రహదారికి ఇరువైపులా పశువుల వ్యర్థాలు , మలినాలు కుప్పలుగా వేశారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు రాకపోకలు సాగించే కనపర్రు, బుక్కాపురం , రాజుగారిపాలెం, ఎండుగుంపాలెం గ్రామాల ప్రయాణికులు దుర్గంధం భరించలేక , ముక్కు మూసుకొని అతికష్టంపై ప్రయాణిస్తు న్నారు. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఇక్కడ పక్కకు తప్పుకోవడం కష్టమై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. వీటిని తొలగించడంతో పాటు రహదారిని శుభ్రం చేయించి రహదారిని స్వచ్ఛతగా మార్చేలా చర్య తీసుకోవాలని ఉన్నతాధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.



# సేవాలాల్ స్వామి ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ స్వామి అందించిన ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేగులవరం తండాలో మహాలక్ష్మి అమ్మవారు. శ్రీసంత్ సేవాలాల్ స్వామి వార్ల ఆలయాలకు నూతన జీవ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ప్రతిష్టకు సాంప్రదాయబద్ధంగా క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సమాజాన్ని సత్యం, ధర్మం, న్యాయం వైపు నడిపించి ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని సేవాలాల్ స్వామి ప్రబోధించారన్నారు. ఆయన చూపిన సత్యమార్గాన్ని అనుసరిస్తే సమాజంలో శాంతిని నెలకొల్పవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షులు దారునాయక్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాచర్లలో ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** ఉగాది పర్వదినం సందర్భంగా సాంస్కృతిక వాతావరణం కళకళలాడింది. శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోదండ రామాలయంలో జరిగిన కవి సమ్మేళనంలో ప్రముఖులు కవిత్వంతో ఉగాది ప్రత్యేకతను చాటిచెప్పారు. డాక్టర్ బెజ్జంకి జగన్నాథాచార్యులు, డాక్టర్ ముటుకుల కమలాసన్, సాయి మార్కొండారెడ్డి, కోడెల పూర్ణచంద్రరావు, గాదె రామకృష్ణారావు, ముప్పవరపు గాంధీ, ఈవీఎల్ఎన్ మూర్తి, దుబ్బల దాసు కవి, జూలకంటి పోలిరెడ్డి తదితరులు తమ కవితా పఠనంతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా దుర్గికి చెందిన ఎర్రోజు వీర నరసింహాచార్యులు రచించిన ఆచార్య స్తుతి గేయమాలిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయితను, ప్రముఖులను, కవులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోలిశెట్టి పుల్లారావు, ఒరుగంటి చెన్నకేశవరావు, స్థానికులు, సాహితీ ప్రియులు, కవులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ : యాగంటి

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఇకనుంచి ప్రతి ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. నాడు యువగళం పాదయాత్రలో రాష్ట్రంలో యువత కష్టాలు చూసి జాబ్ క్యాలెండర్ ఇస్తామని మాట ఇచ్చారు. ఉగాది కానుకగా రాష్ట్ర యువతకు 10060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ మంత్రి నారా లోకేష్ విడుదల చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ఇప్పటికే 20 నెలల్లో 6,28,347 ఉద్యోగాలను కల్పించారు. వీటితోపాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిందన్నారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానం అని, అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 6 లక్షల పైచిలుకు ఉద్యోగ, ఉపాధి కల్పన జరిగిందన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనంతో ఈ ఏడాది ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున ఉద్యోగ కల్పన జరుగుతుంది. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు జాబ్స్ కి సంబంధించిన నోటిఫికేషన్లు రిలీజ్ చేస్తుంది. ఉద్యోగార్థులు సన్నద్ధతతో, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని యాగంటి ఆకాంక్షించారు.



# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన చీఫ్‌విప్ జీవీ,డీసీసీబీ మక్కెన

**వినుకొండ,మార్చి20,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా,వినుకొండ నియోజకవర్గ ముస్లిం సోదర,సోదరీమణులకు, ప్రజానీకానికి కూటమి నాయకులు, కార్యకర్తలకు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ ,వినుకొండ ఎమ్మెల్యే జీ.వీఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.





# పేద ముస్లింకు రంజాన్ తోఫా పంపిణీ

**పెదకూరపాడు,మార్చి20,ప్రభాతవార్త:** స్థానిక మండల కేంద్రానికి చెందిన షేక్ మీరస కుమారుడు షేక్ అహ్మద్ వారి తల్లి షేక్ మీరాబీ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు జకాత్‌తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రంజాన్ పండుగను పేద ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ షేక్ ముస్తఫా, మాజీ అంజుమన్ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ షరీఫ్,జాకీర్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# మదర్సా విద్యార్థులకు,మహిళలకు నూతన వస్త్రాల అందజేత

**నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక వరవకట్టలోని మదర్సా ఏ ఫాతిమా జహేరాలో (తాలిం) విద్యను అభ్యసిస్తున్న ముస్లిం మహిళలకు, చిన్నారులకు శుక్రవారం అంజుమన్ జామియా మసీదు కమిటీ సంఘం సభ్యులు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలోని ఈ మదర్సాను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సహకారంతో, ఈ మదర్సాలో వస్తాద్ బి ని పెట్టి క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ముస్లిం మహిళలు, చిన్నారులు ఈ మదర్సాలో విద్యను అభ్యసించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మదినారసూల్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహమత్ అలిగారు, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మాబు, పల్నాడు జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు షేక్. అఖిలా, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు మస్తాన్ బి, అంజుమన్ కమిటీ సభ్యులు కరిముల్లా, సుభాని, షేక్. బాజి, ఐటీడీపీ మస్తాన్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ఇంటి పన్ను బకాయిలు చెల్లించండి : ఎంపిడిఓ

**నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** ఇంటి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించాలని ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి శుక్రవారం కోరారు. మండలంలోని ఇసప్పాలెం గ్రామపంచాయతీ పరిధిలో వారు పర్యటించారు. బకాయి దారులను నేరుగా కలిసి వారికి పన్ను బకాయిల వివరాలను తెలియజేశారు. బకాయిలకు సంబంధించి వడ్డీ రాయితీ వివరాలను తెలియజేశారు. పంచాయితీ పన్నుల చెల్లింపులు గ్రామ అభివృద్ధిలో ఎంతో కీలకమని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ జరుగుతుందని తెలియజేశారు. పన్నుల చెల్లింపు తో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి వివేకానంద ట్రస్టు చేయూత

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించుకుని స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాచర్ల శుద్ధగుంతలలోని జడ్పీ బాలుర హైస్కూల్ ఎదురుగా ఉన్న పూరి గుడిసెలో నివాసముంటున్న దేరంగుల వెంకటేశ్వర్లు, అంజమ్మ, వారి కుమార్తె మానసిక వికలాంగురాలు లక్ష్మి కుటుంబానికి నిత్యావసర సరకులు, దుస్తులు, గాజులు, పండ్లు, అందించినట్లు ట్రస్టు ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. అంజమ్మకు రెండు కనిపించక ఇబ్బంది పడుతుండటంతో మీనాక్షి నేత్రాలయంలో వైద్యం చేయించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నామన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న గంద్రకోట వల్లి మాధవి, కంద్లకుంట అంగన్‌వాడీ టీచర్ చెన్నుపల్లి రుక్మిణిలు సహకరించినట్లు పేర్కొన్నారు. దాతలను గోవిందరెడ్డి అభినందించారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నిత్యం సహకరిస్తున్న మెట్టు గోవిందరెడ్డిని పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.



# ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యేలు

**మాచర్ల, మార్చి 20 ప్రభాతవార్త:** స్థానిక నూర్ మసిద్, మర్కస్ మసీదుల్లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ముస్లి సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ జలీల్‌ఖాన్, వైసీపీ మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# పిన్నెల్లిని కలిసిన కారంపూడి వైసీపీ నాయకులు

కారంపూడి, మార్చి 20 ప్రభాతవార్త: బెయిల్‌పై నెల్లూరు జైలు నుంచి విడుదలై మాచర్ల వెళ్తున్న పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కారంపూడి మాజీ ఎంపీపీ, వైసీపీ నాయకులు మేకల శ్రీనివాసరెడ్డి నకరికల్లు అడ్డరోడ్డు వద్ద పిన్నెల్లిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా మేరక శ్రీనివాసరెడ్డి పిన్నెల్లిని పూలమాలతో సత్కరించి అపూర్వస్వాగతం పలికారు. కార్యక్రమంలో చిన్నకొదమగుండ్ల మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు వీరారెడ్డి, కారంపూడి వైసీపీ మైనార్టీ నాయకులు మస్తాన్, ఒప్పిచర్ల వైసీపీ నాయకులు పాలకీర్తి నరేంద్ర, చినగార్లపాడు వైసీపీ నాయకులు తదితర వైసీపీ నాయకులు పిన్నెల్లిని కలిశారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే సతీమణి

**విజయపురిసౌత్, మార్చి 20 ప్రభాతవార్త:** మాచర్ల మండలం రేగులవరంతండాలో శ్రీమహాలక్ష్మమ్మ, సేవాలాల్ మహారాజ్ స్వామివార్ల కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు జరగాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీపీఐ ఆధ్వర్యంలో 24న ధర్నా

**వినుకొండ,మార్చి20,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు వినుకొండ పట్టణం,రూరల్ ప్రాంతంలో విస్తృత ప్రచార కార్యక్రమం శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయిలు ఆర్థిక సహాయం ప్రభుత్వమే అందజేయాలని చెప్పారు. భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, నిర్మించి ఉన్న టిడ్కో ఇళ్లకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు అందజేయాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు,పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము తదితరులు పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

### -రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ బాధితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని జూపూడి గ్రామానికి చెందిన భాగ్యమ్మ, ఈమె కుమార్తె పిచ్చమ్మ పిడుగుపాటుకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. ఈ సంఘటన జరిగాయ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ వీరిని పరామర్శించి కూటమి ప్రభుత్వం ఆదుకొంటుందని మాట ఇచ్చారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఏపిసిపిడిసిఎల్ నుండి ఒక్కొక్కరికి రూ.5లక్షలు చొప్పున ఇరువురికి రూ.10లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మంజూరు పత్రాలను బాధిత కటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్‌మేనేజిమెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారవు, డీసి అధ్యక్షుడు గణిపిశెట్టి రామకృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షుడు కొచ్చెర్ల రత్నమోహన్, బొనిగల మరియదాసు, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక బ్రాహ్మణ బజారులోని శంకరమఠంలో నూతన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను, పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలుగు నెలల ప్రకారం క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా పరాభవ సంవత్సరానికి సంబంధించిన పంచాగాలను కూడా బ్రాహ్మణ మహాసభ సభ్యులు ఆవిష్కరించారు. అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. ఆదాయ, వ్యయాలను, ఆయా నక్షత్రాలు, రాశులను బట్టి పేరు బలాలను, ఈ ఏడాది ఏ రాశి ఫలాలు ఏ విధంగా ఉంటాయో సవివరంగా వివరించారు. ఈ పంచాంగ శ్రవణంలో భక్తులు, బ్రాహ్మణ మహాసభ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి దేశిరాజు బాలగంగాధర తిలక్, మాజీ అధ్యక్షుడు దేశిరాజు శ్రీనివాసరావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.



# అరటి వ్యర్థాల తరలింపుకు వ్యాపారులు సహకరించాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** డంపింగ్ యార్డుకు అరటి వ్యర్థాలను తరలించడం ద్వారా అక్కడ పలు సమస్యలు ఎదురవుతున్నాయని, వీటిని సులభతరం చేసేందుకు వ్యాపారులు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. డంపింగ్‌యార్డులో అరటి తొండాలు పెద్ద పరిమాణంలో ఉండడం ల్ల వాటిని తరలించడం, రీసైక్లింగ్ చేయడం కష్టతర మవుతోందని కమిషనర్ వ్యాపారులకు సూచించారు. రాటి తొండాలను ముక్కలు ముక్కలుగా చేసి, ఎరువు తయారు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. అందుకు సంబంధించి అరటి తొండాలను ముక్కలు చేసేందుకు కటింగ్ మిషన్ అవసరమైనందను వ్యాపారులు తమ వంతు సహకరిస్తే మునిసిపాలిటీ అందుకు సంబంధించిన చర్యలు చేపడతుందన్నారు. ఈ విషయం వ్యాపారస్తులతో చెప్పడంతో వ్యాపారస్తులు తమ వాటాగా రూ.25వేలు మునిసిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కేవలం మునిసిపల్ యంత్రాంగమే కాకుండా వ్యాపారస్తులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పిన్నిబోయిన పోతురాజు, సచివాలయ సిబ్బంది, ఫ్రూట్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### -కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కాట్రగడ్డ విజయకుమార్


**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి వచ్చే ప్రజలు, ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు వచ్చి మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కెవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కాట్రగడ్డ విజయకుమార్ కోరారు. దాత బొకినాల విజయ రత్నాచార్య సహకారంతో నిడుబ్రోలు యూనియన్ బ్యాంకు వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబాని, కిరణ్‌బాబు, బాబి,యూనియన్ బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# యానాది కార్పోరేషన్ సాధనే లక్ష్యంగా పనిచేయాలి

### -రాష్ట్ర అధ్యక్షుడు యందేటి వెంకటసుబ్బయ్య

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** యానాది కార్పోరేషన్ సాధనే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యందెటి వెంకట సుబ్బయ్య అన్నారు. సత్తెనపల్లి కేంద్రంగా పల్నాడు జిల్లా నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా పోట్లూరి శివయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలకు ఐటిడిఎ సాధన కోసం పోరాటం, మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత, చట్టసభలలో సముచిత స్థానం కోసం భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. సత్తెనపల్లి సిఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ గిరిజనులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పిల్లలను చదివించుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యకు కల్పిస్తున్న ప్రాముఖ్యతను,ప్రాధాన్యతను వివరించారు. మాజీ ట్రైకార్ ఛైర్మన్ గుండా సురేంద్ర మాట్లాడుతూ ఎస్టీలలో యానాదులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. అందుకు పరిష్కార మార్గాలను పరిశోధించి ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్వీఐటీలో ఘనంగా ముగిసిన ప్లేస్‌మెంట్స్ డ్రైవ్

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని ఆర్వీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఇందులో ఆర్వీఐటి విద్యార్థులు 19మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ముందుగా నాల్గవ సంవత్స రం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కంపెనీ వారు ముందుగా విద్యార్థులకు వివిధ రౌండ్ల ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటిలో రిటర్న్ టెస్ట్, ఐటీ, సమూహ చర్చ, హెచ్‌ఆర్ రౌండ్స్ నిర్వహించారు. ఐటీ ఇన్స్టిట్యూట్ సావిలో ఒక విద్యార్థి, ఫ్యూచరిస్టిక్ టెక్లో ఐదుగురు విద్యార్థులు, 24/7జబ్స్‌లో 13మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఆర్వీఐటీ కళాశాల నుంచి ఎంపికైన 19మంది విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఆర్ వంశీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్వీ కృష్ణయ్య, ప్లేస్‌మెంట్ అధికారి డి.శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మల్లికార్జున తదితరులు విద్యార్థులను అభినందించారు.



# ఈద్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, మార్చి 20,ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారని, ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని సచివాలయ సిబ్బందిని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. రోజువారి పర్యటనలో భాగంగా కమిషనర్ రమేష్‌బాబు ఈద్గా ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు.రంజాన్ పండుగ సందర్భంగా అన్ని మసీదుల ప్రాంతంలో బ్లీచింగ్, సున్నం తదితరాలను పిచికారి చేయాలని సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు.ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డ్రైయిన్లను శుభ్రం చేయాలని,దుర్గంధం వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ పిన్నిబోయిన పోతురాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి నారాయణతో ఎమ్మెల్యే అరవింద బాబు భేటీ

## ప్రత్యేక నిధుల మంజూరు కోసం విజ్ఞప్తి



**నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగురు నారాయణను నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలు, అలాగే ప్రజలకు అవసరమైన ప్రధాన వసతులపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా పట్టణంలో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే చదలవాడ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే దిశగా ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని కోరారు. ఎమ్మెల్యే చదలవాడ ప్రతిపాదనలపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందిస్తూ, నరసరావుపేట అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారని, అవసరమైన పనుల ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే చర్యలు చేపడతామని మంత్రి నారాయణ తెలిపారని చెప్పారు.

# 20 లక్షల ఉద్యోగాలే కల్పనే లక్ష్యంగా కూటమి పనిచేస్తుంది

## -జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ సైదా

**నరసరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని జిల్లా




పార్టీ అధ్యక్షులు షేక్. జానీ సైదా పేర్కొన్నారు. పల్నాడు జిల్లా టీడీపి కార్యాలయంలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్. జానీ సైదా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జానీ సైదా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో 6,28,347 నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నారన్నారు. డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్స్ పోస్టు భర్తీ చేశామన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసేదిశగా విశ్వవిద్యాలయలలో 15 వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్1, గ్రూప్ 2 విభాగాలలో 600 ఉద్యోగాలు, శాంతిభద్రతల కోసం 1000 పోలీస్ కానిస్టేబుళ్లు, 400 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్స్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు. నేటి వరకు 30,607 డీఎస్సీ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ ప్రభుత్వ ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈల ద్వారా 2,46,906, ఉపాధి జాబ్ ఫెయిర్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1,46,627, పరిశ్రమల రంగంలో 95,174, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో 64,035, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలలో 13,866, పర్యాటక రంగంలో 5,028 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసి రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జాన్ సైదా కొనియాడారు.

# స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను కలిసిన ఎమ్మెల్యే అరవింద బాబు



**నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని వక్ఫ్ భూముల పరిరక్షణ, వాటి సమర్థ వినియోగం, ముస్లిం మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన పలు సమస్యలను అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకువచ్చారు. నరసరావుపేట ప్రాంతంలో ఉన్న వక్ఫ్ ఆస్తుల అభివృద్ధి, సంరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీని పై చైర్మన్ అబ్దుల్ అజీజ్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా వక్ఫ్ ఆస్తులను అభివృద్ధి చేయడం, పారదర్శక విధానాలతో నిర్వహణ చేపట్టడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్‌కు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం శాంతి, సోదరభావం, దానధర్మాల ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు.

# గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి



**యడ్లపాడు, మార్చి 20, ప్రభాతవార్త :** మండలం బోయపాలెంలో ఎన్ జీ ఎన్ ఆర్ ఎస్ పథకం (ఉపాధి పథకం) పరిధిలో రూ. 8లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం యడ్లపాడు మండల కేంద్రంలో రూ. 20 లక్షలతో నిర్మించాల్సిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు, సాగర్, పోపూరి వెంకయ్య, రామారావు, రత్తయ్య, రఘు రామారావు, ముద్దల నరసయ్య, షేక్ బుడే, పండు, శంకర్, రామకృష్ణ, షేక్ అలాభక్షు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

యడ్లపాడు, మార్చి 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని సందెపూడి గ్రామంలో ఎడపలపాటి చంద్రయ్య, శంకర్ ఐ హాస్పిటల్ వారు సయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్థానికులతోపాటు పలు గ్రామాల నుండి రోగులు విచ్చేసి వైద్య పరీక్షలు



చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 150 హారుగా ఇందులో 55మంది శస్త్రచికిత్స వలకు ఎంపికవ్వటం జరిగిందన్నారు. వీరందరికి విడతల వారీగా శస్త్రచికిత్సలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ,గ్రామ వైద్యులు హనుమంతరావు,విశ్రాంత హెచ్ ఎమ్ లు చంద్రయ్య,కుమారస్వామి,కోటి సుబ్బారావు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## -చీఫ్‌విప్ జీవీ,ఎంపి లావు

**ఈపూరు, మార్చి20, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీఆంజనేయులు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మండలకేంద్రంమైన ఈపూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు,నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని ప్రజా వినతులు స్వీకరించారు. గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారావు సేవా దృక్పథం భావితరాలకు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 20, ప్రభాతవార్త:** ఆసిస్ట్ సంస్థ నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సేవా తత్పరుడు జాస్తి రంగారావుకు ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం లభించడం నియోజకవర్గానికే గర్వకారణమని ఎమ్మెల్యే నిలుస్తుందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా చేయూత నందించడంలో ఆయన చేస్తున్న కృషికి నేడు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రభుత్వ ఉగాది పురస్కారం లభించడం తనకు ఎంతో సంతోషాన్ని




ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. విజయవాడలోని తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది సేవా పురస్కారం పొందిన పట్టణానికి చెందిన జాస్తి రంగారావును. స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి, నియోజకవర్గ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. రంగారావు సేవా దృక్పథం.. సామాజిక సేవా స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా కలిగించిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, జిజిహెచ్ సూపరిడెంట్ యశస్వి రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా రాజీమార్గం

## -మంచికల్లు గొడవలను సర్దుబాటు చేసిన ఎమ్మెల్యే జూలకంటి

వెల్దుర్తి, మార్చి 20 ప్రభాతవార్త: ఫ్యాక్షన్ రాజకీయాలు వద్దు... ప్రాంతాల అభివృద్ధే ముద్దు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెంటచింతల మండలం అలాంటి తప్పులకు తావులేకుండా చూసుకోవాలని సూచించారు. ఫ్యాక్షన్ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే చొరవతో సంతృప్తి చెందిన ఇరువర్గాల వారు పాత కక్షలను పక్కనపెట్టి ఒకరికొకరు



మంచికల్లు గ్రామంలో గత కొంతకాలంలో నెలకొన్న గొడవలపై ఆయన ప్రత్యేక దృష్టిసారించారు. పార్టీలకు అతీతంగా ఇరువర్గాల నాయకులను, గ్రామస్థులను పిలిపించి వారితో ముఖాముఖి మాట్లాడి వివాదాన్ని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని, ముఠా తగాదాల వల్ల జరిగే నష్టం కేవలం ఆ కుటుంబాలకే కాకుండా గ్రామ అభివృద్ధికి కూడా ఆటంకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని పొరపాట్లు జరిగాయని, ఇకపై మిఠయిలు తినిపించుకున్నారు. అనంతరం అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగి ఐకమత్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మంచికల్లు గ్రామ సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, రెండో సర్పంచ్ గోగుల చినపుల్లారెడ్డి, మాజీ సర్పంచులు గోగుల వెంకటేష్‌రెడ్డి, గీదీ సీతారామరెడ్డి, కెనాల్స్ ఛైర్మన్ మద్దిగపు పిచ్చిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గోగుల వెంకట్రామిరెడ్డి, నెమలి రంగారెడ్డి, గోగుల లక్ష్మారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మేకపోతుల పేర్రెడ్డి, పల్లెల రామిరెడ్డి, మద్దిగపు రామిరెడ్డి, స్వామిరెడ్డి, కోలగుట్ల బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

## కేంద్ర బృందం సభ్యులు

గురజాల, మార్చి 20 ప్రభాతవార్త : సామాన్యులకు, రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యాలు అని కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్‌జైన్, డాక్టర్ కుంచె హన్నాహ్ జయశీలి అన్నారు. రెండు ప్రక్రియపై వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది చూపిన శ్రద్ధ, మర్యాదలు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయన్నారు. ఇన్ఫెక్షన్ రహిత వైద్యం, అత్యవసర సమయంలో మెరుగైన



రోజులుగా పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారి పర్యటన శుక్రవారంతో ముగిసింది. ఆసుపత్రిలో అమలు చేస్తున్న ఆధునిక వైద్య సేవలు, రోగులకు అందిస్తున్న సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగుల పేర్ల నమోదు విధానంలో తీసుకొచ్చిన మార్పులు, పేపర్ వినియోగం తగ్గించి డిజిటల్ విధానం ద్వారా చికిత్స చేసు వైద్యంతోపాటు బాధ్యతతో కూడిన సరైన సలహాలు ఇవ్వడమే అన్నారు. ఆసుపత్రికి నేషనల్ క్వాలిటి అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికెట్ పొందేందుకు అర్హత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్ల క్వాలిటి అధికారి డాక్టర్ రాంప్రసాద్, వైద్యులు ఏడుకొండలు, సాయికర్ణకుమార్, వాసు, అరవింద్, సురేష్, స్వరూప, దత్తశ్రీ, హెడ్ నర్సు జయ, సిబ్బంది వెంకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యరపతినేని



**గురజాల, మార్చి 20 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంతో నియమ నిష్ఠలతో నెల రోజులపాటు ఉపవాస దీక్షలు ముగించుకొని ఈదుల్ ఫితర్ నమాజ్ చదువుతున్న ముస్లింలకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని, అన్ని వృత్తులకు సంబంధించిన వారు చేతి నిండి పని ఉండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని అల్లాహ్‌ను వేడుకున్నారు.

# నిరుపయోగంగా ఉన్న ఆర్ అండ్ బీ స్థలం ప్రార్ధనలకు కేటాయించాలని ప్రత్తిపాటిని కోరిన పసుమర్రు తెదేపా నాయకులు,గ్రామ ముస్లింలు

**చిలకలూరిపేట, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రార్ధనా అవసరాల నిమిత్తం గ్రామ ముస్లింలు కోరిన విధంగా ఆర్ బీ స్థలం కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు.

శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్రు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దశరథ రామయ్య నేతృత్వంలో గ్రామానికి చెందిన ముస్లింలు ప్రత్తిపాటిని కలిసి సమస్యపై వినతి పత్రం అందించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ఆర్ అండ్ బీ స్థలాన్ని తమ ప్రార్ధనా అవసరాలకు కేటాయించేలా చూడాలని వారు ప్రత్తిపాటిని కోరగా, ఆయన వెంటనే స్పందించారు. ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో మాట్లాడి స్థలం కేటాయించేలా చూస్తానని గ్రామస్తులకు చెప్పారు.





**కిలోమీటర్ రోడ్డు సరిగా లేక ప్రమాదాలు :**

తూబాడు గ్రామస్తులు సాతులూరు – దింతెనపాడు ఆర్ బీ రోడ్డులో తూబాడు – నాదెండ్ల గ్రామాల మధ్యలోని కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాల్సి ఉందని, మధ్యలో రోడ్డు బాగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తూబాడు గ్రామస్తులు ప్రత్తిపాటికి తెలియచేశారు. గ్రామస్తుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే సదరు కొద్దిపాటి రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనాలు వెంటనే రూపొందించి, ఉన్నతాధికారులకు పంపాలని స్థానిక ఆర్ అండ్ బీ ఇఇని ఆదేశించారు. అంచనాలు పంపాక తనకు చెబితే అధికారులతో మాట్లాడి పాలనా అనుమతులు వచ్చేలా చూస్తానన్నారు. తమ వార్డులో విద్యుత్ స్తంభాలు సరిగా లేవని, వర్షాకాలం వస్తే ఉన్న స్తంభాల్లో కొన్ని నేలకొరిగే అవకాశముందని 8వ వార్డు ప్రజలు ప్రత్తిపాటికి తెలియచేశారు. వెంటనే నూతన విద్యుత్ స్తంభాలు వేయాలని ప్రత్తిపాటి ఆర్ బీ అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ , మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు షేక్ మస్తాన్‌వలి, కొత్త కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చందు ఆంజనేయులుకు ఉగాది పురస్కారం


**విజయపురిసౌత్, మార్చి 20 ప్రభాతవార్త:** విశ్రాంత ప్రాచార్యులు, రచయిత, ప్రేరణాత్మక ఉపన్యాసకులు, నటుడు చందు ఆంజనేయులుకు వల్లూరి ఫౌండేషన్ 2026 ఉగాది



పురస్కారం వరించింది. ఈ పురస్కారాన్ని జీసీఎస్ వల్లూరి, ప్రగతి ఫౌండేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించారు. హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వాహకుడు వల్లూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాణాల నిర్మల, కృష్ణవేణి, డా॥ రాధిక, మల్లెపూల వెంకటరమణ, శంకర్, లింగం, శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందు ఆంజనేయులు మాట్లాడుతూ ఉగాది ప్రాశస్త్యము, స్త్రీ హక్కులపై మాట్లాడారు. ఇంద్రధనుస్సు వంటి తలంపులతో, షడ్రుచుల అభిరుచులతో, మమతానురాలకు నిలయంగా, తెలుగింటి ఆడపడుచుల ఆకాంక్షలతో, లేలేత మామిడి ఆకుల తోరణాలతో గృహాలు ఉండాలని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చందు ఆంజనేయులును ఘనంగా పూలమాలలతో సన్మానించారు.

# శ్రేయ హాస్పిటల్స్ ఐవిఎఫ్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభించిన గోపిరెడ్డి


**నరసరావుపేట టౌన్,మార్చి 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రేయ హాస్పిటల్ అండ్ ఐవిఎఫ్ నూతన భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. హాస్పటల్ చైర్మన్ డాక్టర్ మేకల చంద్ర కిరణ్ రెడ్డి, డాక్టర్ మేకల వసంత కిరణ్ వారికి స్వాగతం పలికారు.స్థానిక గుంటూరు రోడ్డు లోని శ్రేయ హాస్పిటల్స్ ఐ.వి.ఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం



సంతోష్కరమని డాక్టర్ గోపిరెడ్డి పేర్కొన్నారు. హాస్పటల్ చైర్మన్ డాక్టర్ మేకల చంద్ర కిరణ్ రెడ్డి దంపతులకు అభినందనలు తెలియజేశారు. పల్నాడు ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ గైనకాలజీ హాస్పటల్ ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా హాస్పటల్లో సంతాన లేమి సమస్యల పరిష్కారంగా ట్రీట్మెంటు డాక్టర్ మేకల వసంత కిరణ్ అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రెగ్నెన్సీ, డెలివరీ సేవలు, లాప్రోస్కోపి, హిస్టే రోస్కోపి ఆపరేషన్ కేవలం హాస్పిటల్ లో అందుబాటులో ఉండటం సంతోషమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ మేకల చంద్ర కిరణ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో సేవలు సద్వినియోగం చేసుకొని, తమకు ఆశీస్సులు అందించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# టెస్టింగ్ ల్యాబ్ ను పరిశీ లించిన జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు

నరసరావుపేట టౌన్, మార్చి 20 ప్రభాతవార్త ::నరసరావుపేట మండలంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కాంపౌండ్ లోని సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు తనిఖీ చేశారు. 2025 26 సంవత్సరానికి (ఎన్ఎంఎన్ఎఫ్) నేషనల్ మిషన్ ఆన్ నేచరల్ ఫార్మింగ్ లో భాగంగా పల్నాడు జిల్లా 21,260 శాంపిల్స్ తీయాల్సి ఉండగా, ఇప్పటివరకు 18,222 శాంపిల్స్ తీయడం జరిగింది. దాదాపు 85




శాతం మట్టి నమూనాలు ల్యాబ్ కు 4124 చేరినట్లు తెలిపారు. 624 సాయిల్ శాంపిల్స్ ఎనాలిసిస్ కంప్లీట్ చేయగా, రిమైనింగ్ మట్టి నమూనా శాంపిల్స్ కూడా త్వరగా కంప్లీట్ చేయాలని ఎస్టిఎల్ ఏఓ ల్యాబ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి శ్రీనివాసరావు, ఎస్టిఎల్ ల్యాబ్ వ్యవసాయ అధికారి పి. యాకోబు, ఏఈఓ నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, విఏఏ ఎం. మాధవి, శివకుమార్, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

